ChimataMusic.com

# పగలే వెన్నెల.. జగమే ఊయల..

**చిత్రం: పూజా ఫలం (1964)**

**పాడినవారు: S జానకి**

**గీతరచయిత: C నారాయణ రెడ్డి**

**సంగీతం: S రాజేశ్వరరావు**

---

**పల్లవి:**

ఆ అ ఆ.. ఆ అ ఆ.. ఆ అ ఆ.. ఆ ఆ ఆ..

ఆ ఆ ఆ ఆ అ ఆ ఆ ఆ ఆ..

పగలే వెన్నెల.. జగమే ఊయల..

కదలే ఊహలకే కన్నులుంటే.. ఏ ఎ ఏ.. ఏ ఎ ఏ.. ఏ ఎ ఏ..

పగలే వెన్నెల.. జగమే ఊయల..

**చరణం 1:**

నింగిలోన చందమామ తొంగి చూచే..

నీటిలోన కలువభామ పొంగి పూచే..

ఈ అనురాగమే జీవనరాగమై..

ఈ అనురాగమే జీవనరాగమై..

ఎదలో తేనెజల్లు కురిసిపోగా!!

పగలే వెన్నెల.. జగమే ఊయల..

**చరణం 2:**

కడలి పిలువ కన్నెవాగు పరుగు తీసే..

మురళి పాట విన్న నాగు శిరసునూపే..

ఈ అనుభందమే మధురానందమై..

ఈ అనుభందమే మధురానందమై..

ఇలపై నందనాలు నిలిపిపోదా!!

పగలే వెన్నెల.. జగమే ఊయల..

**చరణం 3:**

నీలిమబ్బు నీడలేచి నెమలి ఆడే..

పూల ఋతువు సైగ చూచి పికము పాడే..

నీలిమబ్బు నీడలేచి నెమలి ఆడే..

పూల ఋతువు సైగ చూచి పికము పాడే..

మనసే వీణగా ఝణఝణ మ్రోయగా..

బ్రతుకే పున్నమిగా విరిసిపోదా!!

పగలే వెన్నెల.. జగమే ఊయల..

కదలే ఊహలకే కన్నులుంటే.. ఏ ఎ ఏ.. ఏ ఎ ఏ.. ఏ ఎ ఏ..

పగలే వెన్నెల..